batukammanews.com
TEL/2019/78873

బతుకమ్మ

20 నవంబర్ 2026
శుక్రవారం

తాజా వార్తల సద్దిమూట



గుడిసెలు లేని తెలంగాణ నిర్మాణమే ధ్యేయం

- మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం..
- ఇప్పటివరకు రూ.13 వేల కోట్ల ఖర్చు.
- 16 లక్షల కొత్త రేషన్ కార్డుల పంపిణీ..
- పేదలకు సన్నబియ్యం.
- రైతులకు రూ.2 లక్షల రుణమాఫీ..
- వ్యవసాయ రంగానికి రూ.1.78 లక్షల కోట్లు.
- 75 వేల ఉద్యోగాల భర్తీ..
- యువతకు ఉపాధే ప్రభుత్వ ప్రాధాన్యం.
- ప్రతి కుటుంబానికి రూ.5 లక్షల జీవిత బీమా..
- ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం ప్రారంభం.
- మల్లన్నసాగర్ నిర్వాసితులకు ఇందిరమ్మ ఇళ్లు, పెండింగ్ పరిహారం చెల్లిస్తాం.
- సిద్దిపేట అభివృద్ధికి రూ.50 కోట్లు మంజూరు చేయాలని సీఎం రేవంత్‌రెడ్డికి మంత్రి వివేక్ విజ్ఞప్తి.
- గౌరవెల్లి, గండేపల్లి ప్రాజెక్టుల పూర్తికి సహకరించాలని మంత్రి పొన్నం అభ్యర్థన.

గత ప్రభుత్వం రెండు విడతల్లో రుణమాఫీ చేస్తామని చెప్పి మోసం చేసిందని, తమ ప్రభుత్వం ఒకే విడతలో రూ.2 లక్షల వరకు రుణమాఫీ అమలు చేసి రూ.20 వేల కోట్లు ఖర్చు చేసిందని ముఖ్యమంత్రి తెలిపారు. 50 లక్షల కుటుంబాలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందిస్తున్నామని, వ్యవసాయ రంగంపై రూ.1,78,000 కోట్లు ఖర్చు చేశామని చెప్పారు.

– వెబ్ డెస్క్, బతుకమ్మ

2

23న నిజామాబాద్‌కు

నితిన్ నబీన్..!

గాంధీ చౌక్‌నుంచి ఆర్ఆర్ చౌరస్తా వరకు మహా పాదయాత్ర
జాతీయ అధ్యక్షుడి రెండో ప్రసంగం కు వేదిక కానున్న ఇందూర్



2 లో

భారతీయ జనతాపార్టీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబీన్ ఈ నెల 23న నిజామాబాద్ నగరంలో పర్యటించ నున్నారు. ఈ సందర్భం గా నగరం లో నిర్వహించనున్న మహాపాద యాత్ర లో ఆయన పాల్గొననున్నారు. గాంధీ చౌక్ నుంచి ఆర్ఆర్ చౌరస్తా వరకు ఈపాదయాత్ర కొనసాగనుం డగా, అనంతరం ఆర్ఆర్ చౌరస్తా వద్ద ఏర్పాటు చేసినబహిరంగ సభలో నితిన్ నబీన్ ప్రసంగించ నున్నట్టు విశ్వస నీయంగా తెలిసింది. జాతీ య అధ్యక్షుడి పర్యటనను పురస్క రిం చుకుని కార్యక్రమ ఏర్పాట్ల ను నిజామాబాద్ ఎంపీధర్మపురి అర్వింద్ దగ్గరుండి పర్యవేక్షిస్తున్నారు.

– నిజామాబాద్, బతుకమ్మ

వన్ టౌన్ పిఎస్‌ను తనిఖీ చేసిన

బాసర జోన్ 2 డిఐజీ

నిజామాబాద్ నగరం లోని 1వ టౌన్ పోలీస్ స్టేషన్‌ను బాసర జోన్-2 డీఐజీ కే నారాయణ్ నాయక్ ఆకస్మికంగా తనిఖీ చేసారు. సమీక్షించారు.

– నిజామాబాద్ క్రైం, బతుకమ్మ



2 లో



2 లో

బాలికపై అత్యాచారం కేసులో

నిందితుడికి రెండు జీవిత శిక్షలు

మొత్తం ఆరు నేరాలలో పదివేల చొప్పున జరిమానాలు విధింపు
బాలికకు ఐదు లక్షల రూపాయల ఆర్థిక పరిహారానికి
జిల్లా న్యాయసేవ అధికార సంస్థకు సిపార్సు
నిజామాబాద్ జిల్లా ప్రత్రేక పోక్సో కోర్టు స్పెషల్ సెషన్స్ జడ్జి
దారావత్ దుర్గా ప్రసాద్ తీర్పు

కొండగట్టు చందనోత్సవాలకు

పటిష్ట పోలీస్ బందోబస్తు

బందోబస్తు ఏర్పాట్లను అధికారులతో కలిసి పరిశీలించిన ఎస్పీ

మల్యాల,బతుకమ్మ:కొండగట్టు అంజనేయస్వామి ఆలయంలో నిర్వహించనున్న చందనోత్స వాల సందర్భంగా ఈ నెల 20 నుంచి డిసెంబర్ 29 వరకు పటిష్టమైన పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయ నున్నట్లు జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ తెలిపారు. జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ పోలీస్, ఇతర శాఖల అధికారులతో కలిసి గురువారం కొండగట్టు ఆలయ పరిసర ప్రాంతాలను సందర్శించి బందోబస్తు ఏర్పాట్లను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. భక్తుల రద్దీకి అనుగుణంగా చేపట్టాల్సిన భద్రతా చర్యలు, ట్రాఫిక్ నియంత్రణ, వాహనాల పార్కింగ్, భక్తుల రాకపోకలు, క్యూలైన్ల నిర్వహణ తదితర అంశాలపై అధికారులకు పలు సూచనలు చేశారు.ఈ సంద ర్భంగా ఎస్పీ మాట్లాడుతూ చందనోత్సవాలకు వివిధ ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్య లో భక్తులు కొండగట్టుకు వచ్చే అవకాశం ఉన్నందున



మిగితా..2 లో

బాలికపై అత్యాచారం కేసులో

నిందితుడికి రెండు జీవిత శిక్షలు

నిజామాబాద్ లీగల్,బతుకమ్మ : పట్టుమని పన్నెండేళ్లు నిండని పసిబాలిక గృహ అవసరాల కోసం ఇంటినుండి అప్పుడప్పుడు కిరాణ దుకాణంకు వచ్చిపోయేది.అప్పుడే ఒక మగమృగం కన్నుపడింది. ఆ బాలికను రాత్రివేళ సమయంలో కిరాణ షాపుకు బాలిక వచ్చే మధ్యదారిలో మాయమాటలు జెప్పి దగరలో నిర్మాణంలో ఉన్న భవనంలోకి తీసుకుని వెళ్లి భయం కొలిపే విదంగా బెదిరింపులు చేసి తీవ్రమైన లైంగిక దాడులు చేశాడు. ఒకసారి కాదు పలుమార్లు లైంగిక దాడులు.చివరికి కోర్టు విధించిన రెండు జీవిత కారాగార శిక్షలకు గురై నిజామాబాద్ జిల్లా కేంద్ర కారాగారానికి చేరిన ఒక కామపిషాచుడి కథ.ఎంత బలవంతుడైన చట్టం ముందు బాలాదూర్ అని చట్టం నుండి తప్పించుకోలేడని చెప్పిన కోర్టుతీర్పు.

కోర్టు వెలువరించిన 111 పేజీల తీర్పు వివరాలలోకి...

పన్నెండు సంవత్సరాల బాలికపై పలుమార్లు అత్యాచారం చేసిన షేక్ ఏజాజ్ (20) కు రెండు అత్యాచారాల నేరాలో రెండు జీవిత కారాగార శిక్షలు విదిస్తూ నిజామాబాద్ జిల్లా ప్రత్యేక పోక్సో కోర్టు స్పెషల్ సెషన్స్ జడ్జి దారావత్ దుర్గా ప్రసాద్ గురువారం తీర్పు చెప్పారు . నేరపూరిత బెదిరింపులకుగాను రెండేళు ,పోక్సో చట్టంలో పేర్కొన్న మూడు నేరాలకుగాను పన్నెండు సంవత్సరాల చొప్పున కఠిన కారాగార శిక్షలు విదిస్తున్నట్లు తీర్పులో పేర్కొన్నారు. మొత్తం ఆరు నేరాల్లో పదివేల చొప్పున మొత్తం అరవై వేల రూపాయల జరిమానాలు కూడా విధించారు. నిజామాబాద్ నగరంలోని వినాయక్ నగర్ కు చెందిన షేక్ ఏజాజ్ బోధన్ రోడ్ లో ఉన్న ఒక కాలోని పన్నెండు సంవత్సరాల బాలిక తన తన గృహ అవసరాల కోసమని కిరాణ దుకాణంకు వచ్చివెళ్ళేది గమనించాడు. ఆ బాలికపై అత్యాచారం చేసి లైంగిక వాంఛ తీర్చుకోవాలనే దుష్ట ఆలోచనలు చేశాడు.ఒకరోజు రాత్రి సమయంలో ఒంటరిగా కిరాణ షాపుకు వచ్చి వెళుతున్న బాలికకు మాయమాటలు చెప్పి దగ్గరలో నిర్మాణంలో ఉన్న ఇంటిలోకి తీసుకుని వెళ్లి నేరపూరిత బెదిరింపులు చేసి పసిపాపపై లైంగిక దాడి జరిపాడు. మీ ఇంటిలో ఎవరికైనా చెపితే చంపివేస్తానని బెదిరించి,నిన్ను అత్యాచారం చేసిన ఫొటోలు,వీడియో సెల్ ఫోన్ లో ఉన్నాయి వాటిని ఇతరుల ఫోన్ లలోకి పంపించి ప్రచారం చేస్తానని బెదిరింపులు చేశాడు.బాలిక బలహీన తను ఆసరా చేసుకుని 2021 సంవత్సరంలో పలుమార్లు లైంగిక దాడులు చేశాడు. ఒకనాడు బాలిక తనకు కడుపు నొప్పి అని తల్లికి చెప్పడంతో ఆమె నిజామాబాద్ ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో డాక్టర్లకు చూయించింది.డాక్టర్లు మరోమారు రావాలని సూచనలు చేశారు. బాలిక తల్లి తనకు తెలిసిన ఇద్దరుముగ్గురు మెడికల్ ప్రాక్టీస్నర్లకు చూయించింది. అఖరుగా ఒక ప్రాక్టీస్నర్ స్కానింగ్ కు సిపార్సు చేసి రిపోర్టు తీసుకుని రావాలని కోరాడు. సదరు రిపోర్టులో బాలిక ఆరు నెలల గర్భవతిగా ఉన్నదని తేలడంతో ఆమె తన కూతురును ఇలా ఎలా అయిందంటూ అడగటంతో షేక్ ఏజాజ్ అనే వ్యక్తి తనను బెదిరించి,భయపెట్టి పలుమార్లు లైంగిక దాడులు చేసిన విషయం బయటపెట్టింది. ఆమె తన కూతురును వెంటబెట్టుకు వెళ్లి పోలీస్ స్టేషన్ హౌస్ అధికారికి పిర్యాదు చేసింది. పిర్యాదుననుసరించి సమగ్ర నేర విచారణ చేసిన పోలీసులు సాక్షుల వాంగ్మూలాలు,,ముద్దాయి షేక్ ఏజాజ్ నేర ఒప్పుకోలు పంచానామా,పోరెన్సిక్ రిపోర్ట్,డిఎన్ఎ రిపోర్ట్,బాలిక ప్రసవానంతరం జన్మనిచ్చిన ఆ తరువాత రెండురోజులకే మృతి చెందిన మృతశిశువు డిఎన్ఎ రిపోర్ట్ తో కూడిన చార్జీషీట్ ను కోర్టులో సమర్పించారు.(బాలిక ఆరు నెలల గర్భవతిగా ఉన్నందున అబార్షన్ చేయడం మూలంగా బాలిక మృతి చెందే అవకాశం ఉన్నదనే డాక్టర్ల సలహా మేరకు తొమ్మిది నెలల అనంతరం బాలిక ప్రసవించింది)అభియోగ పత్రం అదారంగా నేర న్యాయ విచారణ నిర్వహించిన పోక్సో స్పెషల్ జడ్జి దుర్గా ప్రసాద్ మొత్తం పదిహేను మంది సాక్షుల సాక్ష్యాలను నమోదు చేసుకుని,ధ్రువీకరించుకున్న పత్రాలు మార్క్ చేసి మరొక వస్తుగత సాక్ష్యాన్ని పరిగణలోకి తీసుకుని,పోరెన్సిక్ రిపోర్ట్,డిఎన్ఎ రిపోర్ట్, ఇవన్ని అధ్యయనం చేసిన జడ్జి దుర్గా ప్రసాద్ ముద్దాయి షేక్ ఏజాజ్ పై నేర అభియోగాలు రుజువు అయినట్లు తీర్పు చెప్పారు.ఇండియన్ పినల్ కోడ్ సెక్షన్ 376 ఏ బి) పన్నెండు సంవత్సరాల బాలికపై అత్యాచారం చేసిన నేరానికి గాను జీవిత కారాగార శిక్ష,సెక్షన్ 376,2ఎన్) పదే పదే అత్యాచారం చేసిన నేరంకుగాను జీవిత కారాగార శిక్ష,సెక్షన్ 506 నేర పూరిత బెదిరింపులు నేరంకుగాను రెండు సంవత్సరాల కఠిన కారాగార శిక్షలు విధించారు.పోక్సో చట్టంలోని సెక్షన్ 5ఎల్) పన్నెండు సంవత్సరాల బాలికపై అత్యాచారం నేరంకుగాను పన్నెండు సంవత్సరాల కఠిన కారాగార శిక్ష,సెక్షన్ 5బాలికను గర్భవతిని చేసి అత్యాచారం నేరంకుగాను పన్నెండు సంవత్సరాల కఠిన కారాగార శిక్ష,సెక్షన్ 5ఎమ్) పన్నెండు సంవత్సరాల బాలికను లైంగిక దాడి చేసిన నేరంకుగాను పన్నెండు సంవత్స రాల కఠిన కారాగార శిక్ష లు విదిస్తూన్నట్లు న్యాయ మూర్తి దుర్గా ప్రసాద్ తమ తీర్పులో తెలిపారు. ఆరు శిక్షలలో పదివేల చొప్పున మొత్తం అరవై వేలు జరిమానా విధించారు. జరిమానా చెల్లించని యెడల అదనంగా ఆరు నెలల చొప్పున జైలుశిక్షలు అనుభవించాలన్నారు.శిక్షలన్నీ ఏకకాలంలో అనుభవించాలని తీర్పులో పేర్కొన్నారు.అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ నరసింహ రెడ్డి పోలీసుల తరపున ప్రాసిక్యూషన్ నిర్వహించారు.బాధిత బాలికకు ఐదు లక్షల రూపాయల పరిహారానికై నిజామాబాద్ జిల్లా న్యాయసేవ సంస్థకు సిపార్సు తీవ్రమైన శారీరక,మానసిక హింసలకు,లైంగిక దాడులకు గురైన బాలికకు ఐదు లక్షల రూపాయల పరిహారం నిజామాబాద్ జిల్లా న్యాయసేవ సంస్థ అందజేయడానికి న్యాయపరమైన చర్యలు తీసుకోవాలని జడ్జి దుర్గా ప్రసాద్ తమ తీర్పులో సిపార్సు చేశారు.

గుడిసెలు లేని తెలంగాణ నిర్మాణమే ధ్యేయం

గతంలో వరి సాగు చేస్తే ఉరి వేసుకోవాల్సిందేనని ప్రచారం చేసిన పరిస్థితుల నుంచి నేడు సన్నవడ్లకు క్వింటాలుకు రూ.500 బోనస్ అందించే స్థాయికి వ్యవసాయ రంగాన్ని తీసుకొచ్చామని తెలిపారు.యువతకు ఉపాధి కల్పించేందుకు ఇప్పటివరకు 75 వేల ఉద్యోగాలు భర్తీ చేశామని, ఒక్కరోజు కూడా సెలవు తీసుకోకుండా ప్రజల మధ్య ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నామని అన్నారు.ప్రజలు ఆత్మగౌరవంతో జీవిస్తున్నారా లేదా అన్నది ఆలోచించాలని, ఆత్మగౌరవం వైపు ఉంటారో, బానిసత్వం వైపు ఉంటారో నిర్ణయించుకోవాలని ముఖ్యమంత్రి పిలుపునిచ్చారు.

మల్లన్నసాగర్ నిర్వాసితులకు ఇందిరమ్మ ఇండ్లు, పెండింగ్ పరిహారం

మల్లన్నసాగర్ నిర్వాసితులందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామని ముఖ్యమంత్రి హామీ ఇచ్చారు. అధికారులు నిర్వాసితుల వద్దకు వచ్చి వివరాలు సేకరిస్తారని, పెండింగ్‌లో ఉన్న పరిహారాన్ని పూర్తిస్థాయిలో చెల్లిస్తామని స్పష్టం చేశారు.

ఎమ్మెల్సీ,డిపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ

దేశ, విదేశీ నాయకులకు ఉక్కు మహిళగా ఆదర్శంగా నిలిచిన భారతరత్న ఇందిరాగాంధీ జయంతి సందర్భంగా ముఖ్యమంత్రి చేతుల మీదుగా ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకాన్ని ప్రారంభించి ప్రతి కుటుంబానికి రూ. 5 లక్షల జీవిత బీమా కల్పించడం అభినందనీయమని తెలిపారు. మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి మాట్లాడుతూ,సిద్దిపేట జిల్లా పర్యటనకు విచ్చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఘన స్వాగతం పలికిన ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. ముఖ్యమంత్రి నాయకత్వంలో తెలంగాణ ప్రభుత్వం దేశంలో ఎక్కడా లేని విధంగా సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని పేర్కొన్నారు.ఇందిరమ్మ ఇండ్ల పథకం కింద మొదటి విడతలో 4.5 లక్షల ఇండ్ల నిర్మాణం పూర్తి చేశామని, రెండో విడతలో మరో రెండున్నర లక్షల ఇండ్ల నిర్మాణం చేపడుతున్నామని తెలిపారు.గతంలో పెండింగ్‌లో ఉన్న కొత్త పెన్షన్ల సమస్యను ముఖ్యమంత్రి పరిష్కరించి నాలుగున్నర లక్షల నూతన పెన్షన్లు మంజూరు చేశారని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న 27 లక్షల మంది విద్యార్థులకు దేశంలో ఎక్కడా లేని విధంగా బ్రేక్‌ఫాస్ట్ పథకాన్ని అమలు చేస్తున్నామని చెప్పారు.యువతకు నాణ్యమైన సాంకేతిక శిక్షణ అందించేందుకు ప్రతి నియోజకవర్గ కేంద్రంలో అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్లు ఏర్పాటు చేశామని, టామ్‌కామ్ ద్వారా విదేశాల్లో కూడా యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.మల్లన్నసాగర్ నిర్వాసితులకు పెండింగ్ పరిహారం వెంటనే చెల్లించాలని, సిద్దిపేట మున్సిపాలిటీ అభివృద్ధికి రూ. 50 కోట్లు మంజూరు చేయాలని ముఖ్యమంత్రిని కోరారు.

మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ..

గత పాలకుల నిర్లక్ష్యానికి గురైన గౌరవెల్లి, గండేపల్లి ప్రాజెక్టుల పనులను పూర్తి చేసేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పూర్తిస్థాయిలో సహకరించాలని కోరారు. హుస్నాబాద్ ప్రాంతాన్ని కరీంనగర్ జిల్లాలో కలపాలన్న ప్రజల ఆకాంక్షను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లారు.


మంత్రి దామోదర రాజనర్సింహా మాట్లాడుతూ..

గతంలో భారతరత్న ఇందిరాగాంధీ మెదక్ పార్లమెంట్ సభ్యురాలిగా సేవలందించారని, అందుకే ఆమె జయంతి వేడుకలను సిద్దిపేటలో నిర్వహించాలని ముఖ్యమంత్రి ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని తెలిపారు.ఇందిరాగాంధీ జయంతి సందర్భంగా పేద కుటుంబాలకు జీవిత భద్రత కల్పించాలనే ఉద్దేశంతో ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకాన్ని ప్రభుత్వం ప్రారంభించిందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఉమ్మడి మెదక్ జిల్లా ఇన్‌చార్జి మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి, మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, దామోదర రాజనర్సింహా, సీతక్క, పొన్నం ప్రభాకర్, పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకటస్వామి, చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, జిల్లా కలెక్టర్ కె. హైమావతి, తదితరులు పాల్గొన్నారు


23న నిజామాబాద్‌కు నితిన్ నబీన్..!



పర్యటన విజయవం తంగా నిర్వహించేందుకు పార్టీ ముఖ్య నాయకులతో ఎంపీ జూమ్ సమావేశం నిర్వహించి పలు అంశాలపైదిశానిర్దేశం చేసినట్లు సమాచారం.ముఖ్యంగాపాదయాత్ర నిర్వహణ, సభా ప్రాంగణం ఏర్పాటు,నాయకులు, కార్యకర్తల సమన్వయం, జన సమీకరణ తదితర అంశాలపై నాయకులకు సూచనలు చేసినట్లు తెలుస్తోంది. వివిధస్థాయిల్లో నాయకులకు బాధ్యతలు అప్పగిస్తూ, కార్యక్రమానికి సంబంధించిన ఏర్పాట్లను వేగవంతంచేస్తున్నట్లు పార్టీ వర్గాల



సమాచారం.నితిన్ నబీన్ పర్యటన నేపథ్యంలో నిజామాబాద్నగరంలో బీజేపీ శ్రేణులు భారీ స్థాయిలో ఏర్పాట్లకు సిద్ధమవుతున్నాయి. జాతీయఅధ్యక్షుడి పర్యటనను విజయవంతం చేసేందుకు పార్టీ ముఖ్య నాయకులు సమన్వయంతో ముందుకుసాగుతున్నారు. బిజెపి జాతీయ అధ్యక్షుడిగా బాధ్యతలు తీసుకున్నతొలినాళ్లలో నితిన్ నబీన్ హైదరబాద్ లో పర్యటించారు. అతరువాత తెలంగాణలో మళ్లీజాతీయ అధ్యక్షుడితో పార్టీ శ్రేణుల సమావేశాలు జరుగలేదు. ఈ నేపథ్యంలో జాతీయఅధ్యక్షుడి



ఇందూర్ పర్యటన ప్రాధాన్యత సంతరించుకుంది. బిజెపి అధినేత పర్యటన అనంతరంరాజకీయ సమీకరణలు మారే అవకాశం ఉంది. తెలంగాణలో పాగా వేసేందుకు బిజెపి విశ్వప్రయత్నం చేస్తుండగా అపార్టి జాతీయ నాయకత్వం రాష్ట్రంలో క్షేత్రస్థాయిలో పార్టిపరిస్థితి భవిష్యత్తులో అనుసరించాల్సిన వ్యూహాలు కోసమే ఈ సమావేశం నిర్వహిస్తున్నట్లు తెలిసింది. బీజేపీ చీఫ్ పర్యటనను ఇందూర్ లో పెట్టేందుకు ఎంపీ అర్వింద్ ధర్మపురిపట్టు బట్టి రప్పిస్తున్నారనే టాక్ ఉంది.

కొండగట్టు చందనోత్సవాలకు పటిష్ట పోలీస్ బందోబస్తు

ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు ప్రణాళికతో పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. భక్తులు ప్రశాంతమైన వాతావరణంలో స్వామివారిని దర్శించుకుని సురక్షితంగా తిరిగి వెళ్లేలా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.భక్తుల భద్రతకు ప్రాధాన్యత: ఆలయ పరిసర ప్రాంతాల్లో నిరంతరం నిఘా ఉంచాలని, రద్దీ ఎక్కువగా ఉండే ప్రాంతాల్లో పోలీస్ సిబ్బంది అప్రమత్తంగా విధులు నిర్వహించాలని ఆదేశించారు. మహిళలు, వృద్ధులు, చిన్నపిల్లలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. భక్తులు తమ విలువైన వస్తువులు, వ్యక్తిగత సామగ్రి విషయంలో అప్రమత్తంగా ఉండాలని తెలిపారు.ఆలయానికి వచ్చే భక్తుల వాహనాల రాకపోకల వల్ల ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని, వాహనాలను నిర్దేశించిన పార్కింగ్ ప్రదేశాల్లోనే నిలిపేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రధాన రహదారులు, ఆలయానికి వెళ్లే మార్గాల్లో ట్రాఫిక్ క్రమబద్ధీకరణకు ప్రత్యేక సిబ్బందిని నియమించాలని తెలిపారు.బందోబస్తు విధుల్లో పాల్గొనే ప్రతి పోలీస్ అధికారి, సిబ్బంది తమకు కేటాయించిన విధులను బాధ్యతాయుతంగా నిర్వహించాలని, భక్తులతో మర్యాదపూర్వకంగా వ్యవహరిస్తూ వారికి అవసరమైన సహాయ సహకారాలు అందించాలని ఎస్పీ గారు సూచించారు. ఏదైనా అత్యవసర పరిస్థితి ఎదురైతే వెంటనే స్పందించేలా సిబ్బంది సిద్ధంగా ఉండాలని తెలిపారు.





వన్ టౌన్ పిఎస్ ను తనిఖీ చేసిన బాసర జోన్ 2 డిఐజీ

గురువారం ఉదయం డీఐజీ కె. నారాయణ్ నాయక్ ను ఆకస్మికంగా తనిఖీ చేసి స్టేషన్ నిర్వహణ, రికార్డుల నిర్వహణ, కేసుల దర్యాప్తు పురోగతిని ఈ సందర్భంగా డిఐజీ సిబ్బంది విధులు, బాధ్యతలు, సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కేసుల దర్యాప్తును వేగవంతం చేసి నిర్ణీత సమయంలో చార్జిషీట్లు దాఖలు చేయాలి అని సూచించారు. పెండింగ్ కేసులు, సమన్లు, వారెంట్ల అమలుపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు.ప్రజలతో మర్యాదపూర్వకంగా వ్యవహరిస్తూ మెరుగైన సేవలు అందించాలి అన్నారు.పోలీస్ శాఖపై ప్రజల్లో నమ్మకం పెరిగేలా ప్రతి ఒక్కరూ అంకితభావంతో, క్రమశిక్షణతో



విధులు నిర్వహించాలని సిబ్బందికి సూచించారు.డిఐజీతో పాటు పోలీస్ కమిషనర్ సాయి చైతన్య, ఏసీపీ ప్రకాష్ యాదవ్, ఎస్హెచ్ఓ శ్రీనివాస్ ఉన్నారు.

మున్సిపల్ కౌన్సిల్ సమావేశంలో ఎమ్మెల్యే వ్యవహరించిన తీరు సరికాదు..!

టీపీసీసీ ప్రధాన కార్యదర్శి గడ్డం చంద్రశేఖర్ రెడ్డి

కామారెడ్డి, బతుకమ్మ: కామారెడ్డి మున్సిపాలిటీలో అవినీతి, అక్రమాలు జరుగుతున్నాయని భావిస్తే సంబంధిత ఆధారాలతో ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేయాలని, అంతేకానీ కౌన్సిలర్లను, ప్రభుత్వ అధికారులను ఎమ్మెల్యే వెంకట రమణా రెడ్డి బెదిరించడం తగదని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి గడ్డం చంద్రశేఖర్ రెడ్డి హితవు పలికారు. శుక్రవారం కామారెడ్డి జిల్లా కేంద్రంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి గడ్డం చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ...కామారెడ్డి మున్సిపల్ కౌన్సిల్ సమావేశం ప్రారంభం నుంచే వివాదాలు, గొడవలతో సాగడం దురదృష్టకరమని అన్నారు. ముఖ్యంగా కాంగ్రెస్ పార్టీకి చెందిన మహిళా కౌన్సిలర్‌ను సమావేశం నుంచి బయటకు వెళ్లాలని ఎమ్మెల్యే కాటిపల్లి వెంకట రమణారెడ్డి ఆదేశించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు. ఎమ్మెల్యే ఎక్స్ అఫీషియో సభ్యుడిగా సమావేశానికి హాజరయ్యే అవకాశం ఉన్నప్పటికీ, కౌన్సిల్ సభ్యులను అవమానించేలా వ్యవహరించడం సరికాదని అన్నారు. ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికైన కౌన్సిలర్ల పట్ల గౌరవంగా వ్యవహరించాల్సిన బాధ్యత ఎమ్మెల్యేపై ఉందని పేర్కొన్నారు. మున్సిపల్ సమావేశంలో గన్‌మెన్లను ఉంచి కౌన్సిలర్లు, అధికారులను భయభ్రాంతులకు గురిచేసే ప్రయత్నం చేయడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని విమర్శించారు. ఎమ్మెల్యే మాట్లాడే ముందు బాధ్యతగా వ్యవహరించాలని, ఆధారాలు లేకుండా నోటికి వచ్చినట్లు ఆరోపణలు చేయడం మానుకోవాలని సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వ పాలనపై



విమర్శలు చేసే ముందు ప్రజలకు తాను చేసిన అభివృద్ధి పనుల గురించి సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.ఎమ్మెల్యేగా గెలిచి మూడేళ్లు గడుస్తున్నా కామారెడ్డి ప్రజలకు చెప్పుకోదగ్గ అభివృద్ధి పనులు చేయలేదని, ప్రజల మధ్యకు వెళ్లి వారి సమస్యలను తెలుసుకునే



పరిస్థితి కూడా లేదని విమర్శించారు.మున్సిపాలిటీలో అవినీతి జరుగుతోందని ఆరోపణలు చేయడం కాదు, నిజంగా అవినీతి ఉంటే బాధ్యులైన అధికారులపై చట్టపరమైన చర్యలు తీసుకునేలా కృషి చేసి చూపించాలని గడ్డం చంద్రశేఖర్ రెడ్డి సవాల్ విసిరారు.

తెలంగాణ తిరుపతి దేవస్థానంలో పూజలు చేసిన జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్

బీర్కూర్, బతుకమ్మ: కామారెడ్డి జిల్లా బీర్కూర్ మండలం తిమ్మాపూర్ గ్రామంలోని ప్రసిద్ధ తెలంగాణ తిరుపతి దేవస్థానంలో జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ పూజలు చేశారు. గురువారం ఆలయంలో స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముందుగా ఆలయానికి చేరుకున్న జిల్లా కలెక్టర్‌కు ఆలయ కమిటీ సభ్యులు ఘన స్వాగతం పలికారు. ఆలయ ప్రాంగణాన్ని, భక్తులకు కల్పిస్తున్న సౌకర్యాలను కలెక్టర్ పరిశీలించారు. స్వామివారి దర్శనానికి ప్రతీరోజూ ఎంతమంది భక్తులు వస్తున్నారు, అన్నదాన కార్యక్రమాల నిర్వహణ, ప్రత్యేక పూజలు, పండుగల సమయంలో భక్తుల రద్దీ తదితర వివరాలను వేద పండితులు, ఆలయ కమిటీ సభ్యులను అడిగి తెలుసుకున్నారు.అలాగే లడ్డూల తయారీ విధానం, ప్రసాదాల పంపిణీ, భక్తులకు అందిస్తున్న వసతులపై ఆరా తీశారు.



ఆలయ పరిసరాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచడంతో పాటు భక్తులకు మరిన్ని మెరుగైన సౌకర్యాలు కల్పించాలని సంబంధిత అధికారులకు సూచించారు. ప్రత్యేక పూజలు, పండుగల సమయంలో భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో



పనిచేయాలని ఆదేశించారు.ఈ సందర్భంగా వేద పండితులు జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్‌ను శాలువాతో ఘనంగా సన్మానించి వేద ఆశీర్వచనాలు అందించారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ విక్టర్, ఆర్డీవో రవీందర్ రెడ్డి, సంబంధిత శాఖల అధికారులు, ఆలయ కమిటీ సభ్యులు, వేద పండితులు తదితరులు పాల్గొన్నారు.

మంత్రి సీతక్క పర్యటన ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్

నిజామాబాద్ అర్బన్ , బతుకమ్మ : రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి, నిజామాబాద్ ఉమ్మడి జిల్లా ఇంచార్జి మంత్రి ధనసరి అనసూయ సీతక్క శుక్రవారం నిజామాబాద్ జిల్లాలో పర్యటించనున్న నేపథ్యంలో మంత్రి పర్యటన ఏర్పాట్లను కలెక్టర్ ఇలా త్రిపాఠి గురువారం పరిశీలించారు. జిల్లా కేంద్రంలోని రాజీవ్ గాంధీ ఆడిటోరియంలో ఏర్పాటు చేసిన చేయూత పెన్షన్ల పంపిణీ, లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల అందజేత కార్యక్రమాలలో ఇతర ప్రజాప్రతినిధులతో కలిసి ఇంచార్జి మంత్రి పాల్గొననుండగా, కలెక్టర్ ఆడిటోరియంను సందర్శించారు. ఏర్పాట్లను క్షేత్రస్థాయిలో



పరిశీలించి, అధికారులకు సూచనలు చేశారు. ఎలాంటి లోటుపాట్లకు తావులేకుండా పక్కాగా ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. కలెక్టర్ వెంట అదనపు కలెక్టర్



భూజంగరావు, ట్రైనీ కలెక్టర్ సురేష్, డీఆర్ఓ గీత, డీఆర్డీఏ సాయన్న, ఆర్డీఓ రాజేంద్ర కుమార్, నగర పాలక సంస్థ అదనపు కమిషనర్ చంద్రశేఖర్ తదితరులు ఉన్నారు.

శ్రీవారిని దర్శించుకొన్న జాతీయ పసుపు బోర్డు చైర్మన్

భీమ్ గల్, బతుకమ్మ :భీమ్ గల్ మండలంలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం లింబాద్రి గుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారిని జాతీయ పసుపు బోర్డు చైర్మన్ పల్లె గంగారెడ్డి, బాల్కొండ కానిస్టెన్సీ బీజేపీ ఇంచార్జ్ డాక్టర్. మల్లికార్జున్ రెడ్డిలు దర్శించుకొన్నారు. శ్రీవారి బ్రహ్మోత్సవాల దరిమీల శ్రీవారి కల్యాణ మహోత్సవంను వారు కనులారా వీక్షించారు.స్వామివారి దివ్య కల్యాణాన్ని వీక్షించి ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారి ఆశీస్సులుపొందారు.ఈ సందర్భంగా ఆలయ ధర్మకర్త సంబి పార్థసారథి ప్రత్యేక పూజలు నిర్వహించి, శేష వస్త్రాలతో సత్కరించి ఆశీర్వచనాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ భీమ్ గల్ మండల అధ్యక్షులు అరే రవీందర్, పట్టణ అధ్యక్షులు కనికరం మధు, స్టేట్ కౌన్సిల్ మెంబర్ యోగేశ్వర్ నర్సయ్య, బీజేపీ నాయకులు శెట్టి ప్రేమ్‌చంద్, కిసాన్ మోర్చా అధ్యక్షులు నీలం గంగాధర్, సీనియర్ నాయకులు మూల్గె మైపాల్, రాగి రఘు, దర్పల్లి మైపాల్ తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



ప్రపంచ మత్స్యకార దినోత్సవ పోస్టర్ల అవిష్కరణ



నిజామాబాద్ సిటి, బతుకమ్మ:నవంబర్ 21న ప్రపంచ మత్స్యకారుల దినోత్సవం పోస్టర్ ను ఆవిష్కరించారు ముదిరాజ్ సంఘం జిల్లా నాయకులు. నిజామాబాద్ నగరంలోని గుపన్ పల్లిముదిరాజ్ సంఘం (పెద్దమ్మ తల్లి దేవాలయంలో) గురువారం పోస్టర్ల అవిష్కరణ జరిగింది. ఈ సంధర్భంగా జిల్లా ముదిరాజ్ మహాసభ జిల్లా అధ్యక్షులు మెతుకు శివ కుమార్ మాట్లాడుతూ...ప్రపంచ మత్స్యకారుల దినోత్సవం సంద ర్భంగా ఈ నెల 21 నుంచి ప్రతి పల్లెల్లో,, పట్టణంలో జిల్లా కేంద్రాలలో జెండా ఎగురవేసి ముదిరాజుల ఆత్మగౌరవాన్ని నిలబెట్టేందుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. శనివారం ధర్పల్లి మండలం కోరట్ పల్లి లో మత్స్య కారుల దినోత్సవం ,జెండా ఆవిష్కరణ ఘనంగా నిర్వహించడం జరుగుతుంది కావునా ఈ కార్యక్రమానికి ముదిరాజ్ జిల్లా నాయకులు ,ముదిరాజ్ బంధువులు అందరూ కూడా హాజరై ఈ కార్యక్రమం విజయవంతం చేయగలరు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ముదిరాజ్ మహాసభ జిల్లా అధ్యక్షులు మెతుకు శివకుమార్ ముదిరాజ్ యూత్ విభాగం ఇన్చార్జి పెంచాలా మహేష్ ముదిరాజ్ ,గుపనపల్లి ముదిరాజ్ సంఘం అధ్యక్షులు పిట్టల భూమయ్య ముదిరాజ్, రాజన్న ముదిరాజ్, అనిల్ ముదిరాజ్, శేఖర్ ముదిరాజ్, తదితరులు పాల్గొన్నారు

బీహార్‌లో పట్టపగలు

నగల దుకాణంలో దోపిడీ

తుపాకులు చూపించి 30 కోట్ల నగలు లూటీ



వెబ్ డెస్క్, బతుకమ్మ:బీహార్ లోని పశ్చిమ చంపారన్ జిల్లాలో అతి పెద్ద నగల దుకాణం సెన్కోలో పట్ట పగలు దోపిడీ జరిగింది. ఈ దోపిడీ కేసులో 30. నుంచి.40కోట్ల రూపాయలు విలువ చేసే నగలు దో చేశారు. మూడు మోటార్ సైకిల్స్ పై వచ్చిన ఆరుగురు పిస్టల్స్ చూపించి, అందరి వద్ద మొబైల్ ఫోన్లు తీసుకుని, ఒక గదిలో వేసి, అందరినీ కట్టేసి దోపిడీ సొత్తు తో వెళ్ళిపోయారు. ఆరుగురు వ్యక్తులు నగల దుకాణంలో చోరీ చేసిన వ్యవహారం సిసి కేమెరాలలో నిక్షిప్త మయ్యాయి. వాటి ఆధారంగా పోలీసులు దొంగల కోసం గాలిస్తున్నారు. పాత నేరస్థుల గురించి విచారణ మొదలు పెట్టారు.

చిక్లీలో కొత్త పింఛన్లు లను పంపిణీ



మాక్లూర్, బతుకమ్మ: మాక్లూర్ మండలం చిక్లీ గ్రామ పంచాయతీ లో ఇటీవల ప్రభుత్వం మంజూరు చేసిన చేయూత పింఛన్లు లను సర్పంచ్ భూమన్న,ఉప సర్పంచ్ సతీష్ గ్రామ పంచాయతీ పాలకవర్గ సభ్యులు పంపిణీ చేశారు. గురువారం గ్రామ పంచాయతీ కార్యాలయంలో నూతన పింఛన్లు లను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సం దర్భం గా సర్పంచ్, ఉప సర్పంచ్ లు మాట్లాడుతూ... కాంగ్రెస్ సర్కార్ ప్రవేశ పెట్టిన చేయూత పెన్షన్ లో భాగంగా కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వినయ్ రెడ్డి సహాయ సహకారాలతో వితంతువుల కు,వికలాంగులకు,గీత కార్మికులకు మంజూరు చేసిన నూతనంగా చేయూత పెన్షన్ పంపిణీ చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ పాలకవర్గ సభ్యులు కాంగ్రెస్ నాయకులు గ్రామస్తులు పాల్గొన్నారు.

మూడు నెలల పాప పదివేలకు

విక్రయానికి యత్నం

అర్థిక స్థోమత లేక తల్లిధండ్రుల యత్నాలు

ఐసిడిఎస్ అధికారులకు ఉప్పంధడంతో

బిర్కూర్, బతుకమ్మ:కామారెడ్డి జిల్లా బీర్కూర్ మండల కేంద్రంలో 3 నెలల పాప ఆరోగ్యం బాగా లేదని ఆర్థిక స్థోమత లేక అమ్మటానికి యత్నించడం కలకలం రేపింది.పాప ఆరోగ్యం బాగాలేదని 10 వేలు ఆస్పత్రికి పెట్టి నామని ఆర్థిక స్థోమత లేక బంధువులకు ఇచ్చేద్దామని ప్రయత్నించగా విషయం తెలుసుకున్న ఐసిడిఎస్ అధికారులు వచ్చి కౌన్సిలింగ్ చేశారు. ఈ సంఘటన గురువారం జరిగింది. ఐసిడిఎస్ అధికారులు పాప ను టెస్టులు చేయించి ప్రభుత్వం ద్వారా చికిత్స అందిస్తామని చెప్పినట్లు తల్లి తెలిపింది.పాప తల్లి వద్దనే ఉంది.మా చెల్లి ని నాన్న అమ్ముత నని చెప్పినట్లు 5 సంవత్సరాల పెద్ద కూతురు తెలిపడం గమనర్హం.

నిర్దేశిత గడువులోపు రీ సర్వే పూర్తి చేయాలి...

- బోధన్ ఆర్డిఓ విజయలక్ష్మి...



రుద్రూర్, బతుకమ్మ : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న భూ భారతి రీ-సర్వే ప్రక్రియలో భాగంగా రుద్రూర్ మండలంలోని చిక్కడపల్లి గ్రామ శివారులో గురువారం నిర్వహిస్తున్న సర్వేను బోధన్ ఆర్డివో విజయలక్ష్మి ఆకస్మికంగా తనిఖీ చేశారు. రోజుకు కనీసం 30 ఎకరాలు తగ్గకుండా సర్వే చేపట్టి, డిసెంబర్ 15వ తేదీలోపు నిర్దేశిత గడువులోగా సర్వే పూర్తి చేయాలని సిబ్బందిని ఆదేశించారు. ఆర్డిఓ వెంట తహసిల్దార్ సుధీర్, ఆర్ఐ భారతి, రెవిన్యూ సిబ్బంది తదితరులు ఉన్నారు.

కెనాల్ పూడికతీత పనులు ప్రారంభం

కెనాల్ పూడికతీత పనులను పరిశీలించిన ప్రజాప్రతినిధులు



బాన్సువాడ బతుకమ్మ: బాన్సువాడ మున్సిపాలిటీ ఆధ్వర్యంలో కల్కి చెరువు కింద ఉన్న కెనాల్ కాలువ పూడికతీత పనులను ప్రారంభించారు. పట్టణంలోని 15వ వార్డు నుంచి ఈ పనులకు శ్రీకారం చుట్టారు.కాలువలో చాలా కాలంగా పేరుకుపోయిన మట్టి, పూడిక, చెత్తాచెదారాన్ని తొలగించి నీటి ప్రవాహానికి ఎలాంటి ఆటంకాలు లేకుండా చర్యలు చేపడుతున్నారు. మురుగునీరు సజావుగా ప్రవహించేలా, వర్షాకాలంలో నీరు నిల్వ ఉండకుండా ముందస్తు చర్యల్లో భాగంగా ఈ పనులు చేపట్టినట్లు నాయకులు తెలిపారు.మున్సిపాలిటీ పరిధిలోని కాలువలను ఎప్పటికప్పుడు శుభ్రం చేయడం ద్వారా పరిసర ప్రాంతాల్లో పారిశుద్ధ్య పరిస్థితులు మెరుగుపడటంతో పాటు దోమల వ్యాప్తిని అరికట్టవచ్చని పేర్కొన్నారు. ప్రజారోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని కాలువల శుభ్రతకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.కాలువల్లో చెత్తాచెదారం వేయకుండా, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటూ మున్సిపల్ సిబ్బందికి ప్రజలు సహకరించాలని నాయకులు కోరారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు రమేష్, కాలేఖ్, ఫెరోజ్ ఖాన్, కోఆప్షన్ సభ్యులు రోహిత్, సుల్తానా గౌస్, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

తాటి చెట్టుపై నుంచి పడి గీత కార్మికుడు మృతి..



ఇందల్వాయి,బతుకమ్మ: ఇందల్వాయి పోలీస్ స్టేషన్ పరిధిలోని సిర్నపల్లి గ్రామానికి చెందిన నాగపురి కిషోర్ గౌడ్ ప్రమాదవశాత్తు తాటి చెట్టు పై నుండి పడి మృతి చెందినట్లు ఇందల్వాయి ఎస్సై సుమలత తెలిపారు, ఆమె తెలిపిన వివరాలు ఈ విధంగా ఉన్నాయి బుధవారం సాయంత్రం వృత్తి రీత్యా కళ్ళు గీయడానికి వెళ్లిన కిషోర్ గౌడ్ ప్రమాదవశాత్తు తాటి చెట్టు పై నుండి పడి అక్కడికక్కడే మృతి చెందినట్లు భార్య నాగపురి లావణ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఇందల్వాయి ఎస్ఐ సుమలత తెలిపారు, ఈ మేరకు కేసు నమోదు చేసుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం జిల్లా కేంద్ర ఆసుపత్రికి తరలించడం జరిగిందని ఆమె వివరించారు, భార్య లావణ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ సుమలత తెలిపారు

క్రీడా మైదానాన్ని పరిశీలించిన ఎంఈఓ



భీమ్ గల్, బతుకమ్మ :భీమ్ గల్ మండల కేంద్రంలోని కృష్ణి హైస్కూల్ లోని క్రీడా మైదానాన్ని మండల్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ (ఎంఈ ఓ) స్వామి గురువారం పరిశీలించారు. ఈనెల 20 నుండి మండల కేంద్రంలో నిర్వహించనున్న 70వ ఎస్జీఎఫ్ భీమ్ గల్ అర్బన్, మండల్ లెవల్ క్రీడాలను నిర్వహించనున్న నేపథ్యంలో నిర్వహణ మైదానాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో పీ. డీ రమణ,కో కన్వీనర్ రవీందర్ రెడ్డి,రిటైర్ పీ. డీ విద్యాసాగర్ రెడ్డిలు పాల్గొన్నారు.

ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమాను విజయవంతంగా నిర్వహించాలి

కలెక్టర్ ఇలా త్రిపాఠి





నిజామాబాద్ అర్బన్, బతుకమ్మ : ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెడుతున్న ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం జిల్లాలో సాఫీగా అమలయ్యేలా అధికారులు సమన్వయంతో కృషి చేయాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి సూచించారు. ఈ పథకం అమలు కోసం చేపట్టాల్సిన ఏర్పాట్ల విషయమై సంబంధిత శాఖల అధికారులతో కలెక్టర్ గురువారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో సమావేశం నిర్వహించి కీలక సూచనలు చేశారు.జిల్లాలోని అన్ని మున్సిపల్ కార్యాలయాలు, మండల కేంద్రాల్లోని గ్రామ పంచాయతీలలో జీవిత బీమా వివరాల నమోదు కోసం ప్రత్యేక శిబిరాలు ఏర్పాటు చేయాలని, ఈ నెల 20వ తేదీ నుండి వివరాల నమోదు చేపట్టాలని ఆదేశించారు. ఈ ప్రక్రియ మొత్తం ఆన్ లైన్లో చేయాల్సి ఉన్నందున ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. కుటుంబ సభ్యుల వివరాలు, నామినీలు, వయసు, బంధుత్వ వివరాలు సరిగ్గా నమోదు చేయాలని తెలిపారు. ప్రత్యేక శిబిరాలలో హెల్ప్ డెస్క్, కంప్యూటర్, ఆన్ లైన్ సదుపాయం తదితర వసతులు ఉండేలా చూసుకోవాలని కలెక్టర్ సూచించారు. వివరాలు నమోదు చేసే ఆపరేటర్లు క్షుణ్ణంగా అవగాహన కలిగి ఉండాలని, ఎంపీడీఓలు నిశిత పర్యవేక్షణ జరపాలని అన్నారు. ఆహార భద్రత కార్డు నెంబర్ ఆధారంగా ఆన్ లైన్లో వివరాలు నమోదు చేసిన మీదట బీమా చేసుకున్న వ్యక్తి మొబైల్ ఫోన్ కు సమాచారం వస్తుందని అన్నారు. నామినీల వివరాలు తెలుపాల్సి ఉన్నందున బీమా చేసుకునే వ్యక్తి నమోదు శిబిరానికి తప్పనిసరి భౌతికంగా హాజరై వివరాలు అందించాల్సి ఉంటుందని కలెక్టర్ స్పష్టం చేశారు. అయితే నామినీలు రావాల్సిన అవసరం లేదని అన్నారు. ఆహార భద్రత కార్డు కలిగి ఉన్న కుటుంబాల వారు ఎక్కడి నుండి అయినా సరే ఈ పథకం కింద తమకు అనుకూలమైన శిబిరానికి వెళ్లి వివరాల నమోదు చేసుకోవచ్చని కలెక్టర్ సూచించారు.కాగా, రిజిస్ట్రేషన్ వివరాలను ప్రత్యేకంగా రిజిస్టర్ లో పొందుపరుస్తూ, రోజువారీగా నివేదిక రూపంలో జిల్లా యంత్రాంగానికి వివరాలు పంపాలని అధికారులను ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేయనున్న ఈ పథకాన్ని అధికారులంతా సమన్వయంతో పనిచేసి విజయవంతం చేయాలని కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ భుజంగరావు, జెడ్పీ సీఈఓ సాయాగౌడ్, డీఆర్డీఓ సాయన్న, నగర పాలక సంస్థ సహాయ కమిషనర్ చంద్రశేఖర్, మున్సిపల్ కమిషనర్లు, మండల ప్రత్యేక అధికారులు, ఎంపీడీఓ లు, ఎంపీఓ లు, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

తెలంగాణ అగ్నిమాపక స్పెషల్ ప్రొటెక్షన్ ఫోర్స్ డీజీగా సజ్జనార్ భాధ్యతల స్వీకరణ





హైదరబాద్, బతుకమ్మ :అగ్నిప్రమాదాలు, ప్రకృతి విపత్తుల వేళ ప్రాణ, ఆస్తి నష్టాలను నివారించడమే ప్రథమ లక్ష్యంగా, రెస్పాన్స్ టైమ్‌ను మరింత తగ్గించి, ఆధునిక సాంకేతికతతో వేగవంతమైన సేవలందిస్తాం అని సజ్జనార్ అన్నారు. గురువారం తెలంగాణ అగ్నిమాపక స్పెషల్ ప్రొటెక్షన్ ఫోర్స్ డీజీగా సజ్జనార్ బాధ్యతలు స్వీకరించారు. ఈ సంధర్భంగా సజ్జనార్ కు అధికారులు సిబ్బంది ఘన స్వాగతం పలికారు. ఈ సంధర్భంగా సజ్జనార్ మాట్లాడుతూ..పట్టణీకరణకు అనుగుణంగా ఫైర్ సేఫ్టీ నిబంధనలు కచ్చితంగా అమలయ్యేలా చూస్తాం అన్నారు. అదేవిధంగా, రాష్ట్ర సచివాలయం సహా కీలక ప్రభుత్వ ఆస్తులకు రక్షణ కల్పిస్తున్న ఎస్పీఎఫ్‌లో భద్రతా ప్రమాణాలను మరింత పటిష్టం చేస్తాం అన్నారు. సిబ్బంది ఆరోగ్యం, సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తూ.. గ్రౌండ్ హెల్త్ ఛాలెంజ్ ద్వారా రెండు విభాగాల్లోని ప్రతి ఒక్కరికీ వైద్య పరీక్షలు నిర్వహించి వారి హెల్త్ ప్రొఫైల్స్‌ను సిద్ధం చేస్తాం. క్రమశిక్షణ, పారదర్శకతతో ఒక బృందంలా కలిసికట్టుగా పనిచేసి అత్యుత్తమ సేవలందిస్తాం అన్నారు.

మినీ ట్యాంక్ బండ్ నిర్వహణను కార్పొరేషన్ అప్పగించండి

ఇరిగేషన్ అధికారులతో ఎమ్మెల్యే ధనపాల్





నిజామాబాద్ సిటీ, బతుకమ్మ:నగరంలోని రఘునాథ చెరువు మినీ ట్యాంక్ బండ్ నిర్వహణను కార్పొరేషన్ అధికారులకు అప్పగించాలని అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ సూచించారు. గురువారం నగరంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నీటిపారుదల శాఖ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... మినీ ట్యాంకు పండు పై మరమ్మత్తులు చేయించి, వాటి నిర్వహణను కార్పొరేషన్ అధికారులకు అప్పగించాలని తెలిపారు. నగరవాసులకు ఆహ్లాదకరమైన వాతావరణంలో నిర్మించిన మినీ ట్యాంక్ బండ్ పై సకల సౌకర్యాలు కల్పించాలన్నారు. వీలైనంత తొందరగా అప్పగించాలని ఆదేశించారు. ... మున్సిపల్ కమిషనర్ తో భేటీ.... మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ దిలీప్ కుమార్ తో ఎమ్మెల్యే భేటీ అయ్యారు. ప్రధానంగా బోధన్ రోడ్ లో గల ఇంటిగ్రేటెడ్ మార్కెట్ పరిస్థితి, పాత ఎమ్మార్వో కార్యాలయం వద్ద వెజ్ నాన్ వెజ్ మార్కెట్, అమ్మ వెంచర్ సమీపంలో బ్రిడ్జి ప్రతిపాదనలు తదితర అంశాలపై చర్చించారు. నగరంలోని రోడ్లపై ప్యాచ్ వర్క్ రూ.5 కోట్ల స్పెషల్ ఫండ్ స్టేటస్ ను అడిగి తెలుసుకున్నారు.

వాసవి మాత అన్నసత్రం ఆధ్వర్యంలో పులిహోర పంపిణి



భీమ్ గల్, బతుకమ్మ :నింబచల లక్ష్మీనృసింహ స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా కల్యాణ మహోత్సంను పురస్కరించుకొని వాసవి మాత అన్నసత్రం సభ్యుల ఆధ్వర్యంలో గురువారం పులిహోర పంపిణి కార్యక్రమంను చేపట్టారు. స్వామి కళ్యాణోత్సవానికి జిల్లాతో పాటు ఇతర దూర ప్రాంతాల నుండి దర్శనానికి భక్తులు వస్తారు. భక్తుల సౌకర్యార్థం స్థానిక వాసవి సంఘ సభ్యులు పులిహోర పాకెట్లను భీమ్ గల్ బస్ స్టాండ్ లో పంపిణి చేశారు. స్వామి బ్రహ్మోత్సవాల్లో తమ వంతుగా ఈ అన్నప్రసాద కార్యక్రమాన్ని ప్రతి యేడు నిర్వహిస్తున్నట్లు వాసవి సంఘ సభ్యులు తెలిపారు.

కామారెడ్డి జిల్లా ఆసుపత్రి ఎదుట కార్మికుల బిక్షాటన





కామారెడ్డి, బతుకమ్మ:ఎఐటియూసి అనుబంధ సంఘం మెడికల్ ఎంప్లాయిస్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో కామారెడ్డి జిల్లా ఆస్పత్రి శాంటేషన్ పేషంట్ కేర్ సెక్యూరిటీ గార్డ్ కార్మికులు కనీస వేతనాలు పెంచాలని భిక్షాటన నిర్వహించారు. జిల్లా ఆస్పత్రి కార్మికులు గురువారం కామారెడ్డి జిల్లా కేంద్రం ప్రభుత్వాసుపత్రిలో కనీస వేతనాలు పెరిగిన ధరలకు అనుగుణంగా, సుప్రీంకోర్టు జివో ప్రకారం సమాన పనికి సమాన వేతనం కనీసం 26,000 ఇవ్వాలని పిఎఫ్. ఈఎస్ఐ సౌకర్యం పగడ్బందీగా ప్రభుత్వము అమలు చేయాలని డిమాండ్ చేశారు. పెరిగిన ధరలను దృష్టిలో ఉంచుకొని కనీస వేతనాలు పెంచాలని కాంట్రాక్టర్లు వ్యవస్థను రద్దుచేసి కార్మికులకే పని ఇవ్వాలని అదేవిధంగా కామారెడ్డిలో వెయ్యి పడకల ఆసుపత్రిని నిర్మించాలని పని భద్రత కల్పించాలని మెడికల్ ఎంప్లాయిస్ వర్కర్స్ యూనియన్ నాయకులు డిమాండ్ చేశారు .ఇప్పటికైనా ప్రభుత్వాలు మేలుకొని కార్మికులకు కనీస వేతనాలు పెంచాలని అదేవిధంగా కార్మికుల సంఖ్యను పెంచాలని నూతన టెండర్లను వెంటనే కొనసాగించాలని వారు డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ కామారెడ్డి జిల్లా గౌరవ అధ్యక్షులు పి బాలరాజ్, కామారెడ్డి జిల్లా ఏఐటీయూసీ ప్రధాన కార్యదర్శి ,మెడికల్ ఎంప్లాయిస్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర నాయకులు ఎల్ దశరథ్, మెడికల్ ఎంప్లాయిస్ వర్కర్స్ యూనియన్ జిల్లా నాయకులు ఎం ప్రవీణ్, ప్రభుత్వ ఆసుపత్రి జిల్లా అధ్యక్షులు కే శ్రీనివాస్, ఎండి రఫీక్, సునీత, పాజియా, ఎం లక్ష్మి, జి లక్ష్మి, పద్మ, రజిత ,శ్యామల ,సుగుణ ,సావిత్రి ,జమున, రాధా, మమత, నిహారిక ,భాగ్య, వెంకటవ్వ, కవిత, అఖిల ప్రవంతి, కల్పన ,దశరథ్, కే రమేష్, రాములు, రాజయ్య, అజయ్,భరత్ ,గంగాధర్, సత్యం, రమేష్, బి రాజయ్య, భరత్ లు ఉన్నారు.

సహకార కేంద్రబ్యాంక్ వార్షికోత్సవం సందర్భంగా ఉద్యోగుల రక్తదానం







నిజామాబాద్ అర్బన్, బతుకమ్మ:నిజామాబాద్ జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ 104వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఉద్యోగులు స్వచ్ఛంద రక్తదాన చేశారు. గురువారం నిజామాబాద్ రెడ్ క్రాస్ అధ్వర్యంలో బ్యాంక్ అవరణలో రక్తదాన శిబిరం నిర్వహించారు. రక్తదానం శిభిరంను అదనపు కలెక్టర్ రాజా గౌడ్, బ్యాంక్ సీఈఓ నాగభూషణం, ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ జిల్లా చైర్మన్ పోతంకర్ లక్ష్మీనారాయణ , వైస్ చైర్మన్ డాక్టర్ శ్రీను నాయక్ , ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యులు దీకొండ యాదగిరి , కార్యదర్శి గోక అరుణ్ బాబు తదితరులు పాల్గొని ప్రారంభించారు. అనంతరం బ్యాంక్ సీఈఓ నాగభూషణం రెడ్‌క్రాస్ తలసేమియా వార్డును సందర్శించి చిన్నారులను పరామర్శించి, వారికి పాఠశాల బ్యాగులను పంపిణీ చేశారు. తల్లి ధండ్రులు లేని చిన్నారులను దత్తత తీసుకున్న డాక్టర్ శీను నాయక్...డిసిసిబి 104వ వార్షికో త్సవం సందర్భంగా చిన్నారులకు బ్యాగ్ లపం పిణి సంధర్భంగా ఒక హృదయాన్ని కదిలించే సంఘటన చోటుచేసుకుంది. తలసేమియాతో బాధపడుతున్న ఇద్దరు కవల పిల్లలకు తల్లిదం డ్రులు లేరని, వారి నానమ్మ సంరక్షణలో జీవిస్తున్నారని తెలుసుకున్న రెడ్ క్రాస్ సోసైటి వైస్ చైర్మన్ డాక్టర్ శ్రీను నాయక్ ఎంతో చలించిపోయారు.ఆ చిన్నారుల పరిస్థితికి స్పందించి, వారిద్దరినీ దత్తత తీసుకుంటున్నట్లు ప్రకటిం చడమే కాకుండా, వారి చదువు, వైద్యం మరియు భవిష్యత్తుకు సంబంధించిన అన్ని ఖర్చులను తానే భరిస్తానని హామీ ఇచ్చారు. రక్తదానం చేసి ప్రాణా లను కాపాడటం ఒక గొప్ప సేవ. కానీ తల్లిదం డ్రుల ఆదరణకు దూరమైన ఇద్దరు చిన్నారులకు జీవితాంతం అండగా నిలవాలని ముందుకు రావడం అంతకంటే గొప్ప మానవత్వం అని అక్కడకి వచ్చిన అతిథులు అన్నారు. డాక్టర్ శ్రీను నాయక్ ఈ గొప్ప ఔదార్యానికి హృదయపూర్వక అభినందనలు. వారి సేవాభావం మరెందరికో స్ఫూర్తిగా నిలవాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాము అని తెలిపారు.

ఇందిరాగాంధి జయంతి ఘన నివాళులు





నిజామాబాద్ సిటి, బతుకమ్మ:భారత ఏకైక మహిళ ప్రధాని దివంగత ఇందిరా గాంధీ జయంతి సందర్భంగా కాంగ్రెస్ భవన్ నందు జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు నగేష్ రెడ్డి,నగర అధ్యక్షులు బొబ్బిలి రామకృష్ణ ఆధ్వర్యంలో ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయ కులు మాట్లాడుతూ..ఇందిరా గాంధీ కేవలం ఒక ప్రధానమంత్రి మాత్రమే కాదు అని, ఆమె ధైర్యానికి, నాయకత్వానికి, ఆత్మవిశ్వాసానికి ప్రతీక అని అన్నారు. ఆమె ప్రధానమంత్రిగా ఉన్న సమయంలో దేశ అభివృద్ధి కోసం ఎన్నో చారిత్రా త్మక నిర్ణయాలు తీసుకున్నారు అని, 1969లో బ్యాంకుల జాతీయాకరణ చేసి సామాన్య ప్రజలకు బ్యాంకింగ్ సేవలను చేరువ చేశారాని,పేదరిక నిర్మూలన కోసం గరీబీ హటావో నినాదాన్ని ఇచ్చారనీ,హరిత విప్లవానికి ప్రోత్సాహం అందించి వ్యవసాయ రంగ అభివృద్ధికి కృషి చేశారనీ,1971 యుద్ధంలో దేశానికి నాయకత్వం వహించి బంగ్లాదేశ్ ఆవిర్భావంలో కీలక పాత్ర పోషించారనీ,దేశ ఐక్యత, సమగ్రత, సార్వభౌమత్వం కోసం నిరంతరం కృషి చేశారు అని అన్నారు. ఇందిరా గాంధీ ఎన్నో సవాళ్లను ఎదుర్కొన్నప్పటికీ ధైర్యంగా ముందుకు సాగారు అని ఆమె జీవితం ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకం అన్నారు.ముఖ్యంగా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలుగా మనం ఆమె ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలి. పేదల కోసం, రైతుల కోసం, కార్మికుల కోసం, మహిళల హక్కుల కోసం పోరాడాలనీ తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కళ్యుగీత సహకార కార్పొరేషన్ చైర్మన్ శేఖర్ గౌడ్, మేయర్ ఉమారాణి,జిల్లా గ్రంథాలయ చైర్మన్ అంతరెడ్డి రాజారెడ్డి,డిసిసి ఉపాధ్యక్షులు కొడపు శరత్ కుమార్,రత్నాకర్ గౌడ్,జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు విపుల్ గౌడ్,జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు రజిత యాదవ్,జిల్లా ఓ సెల్ అధ్యక్షులు యాదగిరి,జిల్లా ఎ సెల్ అధ్యక్షులు లింగం,జిల్లా ఫిషరీస్ ఛైర్మన్ శ్రీనివాస్,నగర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు రేవతి,సేవాదళ్ అధ్యక్షులు బెన్సన్ రాజు,మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ రాజేంద్ర ప్రసాద్,కార్పొరేటర్లు ఎర్రం గంగాధర్,అన్వర్,పంచారెడ్డి చరణ్,మహిళా కాంగ్రెస్ నాయకులు చంద్రకళ,మలైకా బేగం,అపర్ణ,దబంటు బలరాం,అబ్దుల్ వహీద్,నరేందర్ గౌడ్,నర్సయ్య, మూల్గురీ గణేష్,నరేందర్ సింగ్,విజయలక్ష్మి,విజయరాణి తదితరులు పాల్గొన్నారు.

అనారోగ్య భాధితునికి రూ. 2 లక్షల ఎల్ఓసీ అందజేత



మెండోరా, బతుకమ్మ :అనారోగ్య సమస్యలతో భాధపడుతూ నిమ్స్ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న రఘుపతి వినోద్ వైద్యం ఖర్చుల కోసం రూ. లక్షల ఎల్ ఓ సీ మాజీ మంత్రి, ఎమ్మెల్యే వారి కుటుంబ సభ్యులకు గురువారం అందజేశారు. బాల్కొండ కానిస్టెన్సీలోని మెండోరా మండలం పోచంపాడ్ గ్రామానికి చెందిన భాధితుని ఆరోగ్య విషయంలో ఆర్థిక భరోసాను ఇచ్చేందుకు రూ. 2 లక్షల లెటర్ ఆఫ్ క్రెడిట్ ను సీ. ఎం రిలీఫ్ ఫండ్ ను ప్రశాంత్ రెడ్డి మంజూరి చేయించి హైదరాబాద్ లోని తన నివాసం లో ఇచ్చారు.

ఆర్మూర్ కు రింగ్ రోడ్డు ఫ్లై ఓవర్ కోసం కేంద్రమంత్రి గడ్కరీకి ఎమ్మెల్యే పైడి వినతి



ఆర్మూర్, బతుకమ్మ:ఆర్మూర్ నియోజకవర్గ ప్రజల చిరకాల డిమాండ్ అయిన ఆర్మూర్ కు రింగ్ రోడ్డు మంజూరు చేయాలని, మామిడిపల్లి – ఆర్మూర్ జాతీయ రహదారి 44 వద్ద ఫ్లై ఓవర్ బ్రిడ్జి నిర్మించాలని కేంద్ర రవాణా శాఖ, జాతీయ రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కారిని ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి కోరారు. హైదరాబాద్ లో జరుగుతున్న 85వ ఇండియన్ రోడ్స్ కాంగ్రెస్ (ఐఆర్ సి) సదస్సు సందర్భంగా కేంద్ర రవాణా, జాతీయ రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీ ని ఎమ్మెల్యే పైడి మర్యాదపూర్వకంగా కలిశారు. ఆర్మూర్ పట్టణంలో రోజు రోజుకూ పెరుగుతున్న ట్రాఫిక్ రద్దీ, జాతీయ రహదారి–44 పై తరచూ జరుగుతున్న రోడ్డు ప్రమాదాల వల్ల ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను మంత్రి కి వివరించారు. దీనికి సానుకూలంగా స్పందించిన కేంద్ర మంత్రి గడ్కరీ, సంబంధిత అధికారులతో చర్చించి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

ట్రాక్టర్ దోంగలకు ఎడాది సాధరణ జైలు శిక్ష



కామారెడ్డి, బతుకమ్మ:ట్రాక్టర్ దొంగతనం కేసులో ఇద్దరు నిందితులకు ఏడాది సాధారణ జైలు శిక్ష, రూ.100 జరిమానా విధిస్తూ కామారెడ్డి జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ శ్రీలత గురువారం తీర్పు వెల్లడించారు. ఆపరేషన్ కవచ్‌లో భాగంగా మార్చి 1న గాంధారి ఎక్స్ రోడ్డు వద్ద రూ. 5 లక్షల విలువైన ట్రాక్టర్‌తో గండ్రె స్వామి, విజయ్‌కుమార్‌లను పోలీసులు పట్టుకున్నారు. ఈ కేసులో పోలిస్ శాఖ వెంటనే స్పందించగా న్యాయ స్థానం సైతం తీర్పును వెలువరించింది. సమర్థవంతమైన దర్యాప్తుతో శిక్ష పడటంపై కామారెడ్డి జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర పోలీసులను అభినందించారు

మాచారెడ్డి మండలంలో ఎక్సైజ్ ఎన్ పోర్స్ మెంట్ మెరుపుదాడులు

పదిలీటర్ల సార... 200 లీటర్ల బెల్లం పానకం ధ్వంసం



మాచారెడ్డి, బతుకమ్మ: మాచారెడ్డి మండలంలో ఎక్సైజ్, ఎన్ఫోర్స్మెంట్, టాస్క్ ఫోర్స్ సిబ్బంది సంయుక్తంగా మెరుపు దాడులు నిర్వహించారు. అ సిస్టెంట్ కమిషనర్ ఎన్ఫోర్స్మెంట్ అరు ణ్ కుమార్ అదేశాల మేరకు గురువా రం ప్రణాళిక ప్రకారం ఈ దాడులు జరిగాయి. నిజామాబాద్ ఎన్ఫోర్స్మెంట్ సిబ్బంది, కామారెడ్డి ఎక్సైజ్ సిబ్బంది కామారెడ్డి టాస్క్ ఫోర్స్ సిబ్బంది కలిసి ఉమ్మడిగా మాచారెడ్డి మండలంలోని వివిధ గ్రామాల్లో ఎక్సైజ్ నేరాలపై ఉధృతంగా దాడులు జరిపారు .మైసమ్మ చెరువు తండాలో 5 లీటర్ల సారాయిని స్వాధీనం చేసుకోవడం జరిగింది. అలాగే సోమవారం పేటలో 5 లీటర్ల సారాయిని జప్తు చేసుకుని ఒకరిపై కేసు నమోదు చేశారు. అంతేకాకుండా సోమవారం పేట గ్రామ శివారు వద్ద 200 లీటర్ల బెల్లం పానకం నిలువను గుర్తిం చి వాటిని పూర్తిగా ధ్వంసం చేశారు.సారాయి తయారీ, విక్రయాలపై ఎక్సైజ్ శాఖ కఠినంగా వ్యవహరిస్తోందని, ఇలాంటి దాడులు నిరంత రం కొనసాగుతాయని అధికారులు తెలిపారు. గ్రామాల్లో అక్రమ సారాయి తయారీ గురించి సమాచారం ఇస్తే కఠిన చర్యలు తీసు కుంటామని హెచ్చరించారు. ఈ దాడుల్లో కామారెడ్డి డిటిఎఫ్ సీఐ వి. శ్రీనివాసులు, ఎన్ఫోర్స్మెంట్ ఎస్సై రవి, కామారెడ్డి ఎక్సైజ్ ఎస్సై శ్రీనివాసరావు ,సిబ్బంది పాల్గొన్నారు.

భూక్యా నందుపై బీయర్ఎస్ నాయకులు పోలీస్ ఫిర్యాదు



వేల్పూర్, బతుకమ్మ మా జీ మంత్రి, బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డిపై అసత్య ఆరోపణలు చేస్తున్న భూక్యా నందును కఠినంగా శిక్షించాలని వేల్పూర్ మండల బీయర్ ఎస్ పార్టీ ప్రెసిడెంట్ జైడి నగదర్ రెడ్డి గురువారం వేల్పూర్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. గత కొన్ని రోజులుగా ఎర్రట్ల మండలం బట్టపూర్ గ్రామానికి చెందిన భూక్యా నందు అనే వ్యక్తి సోషల్ మీడియా, ఇతర ప్రచార మాధ్యమాల ద్వారా అసత్య ప్రచారాలను, వ్యక్తిత్వ హననానికి పాల్పడుతున్నడని తెలిపారు. ఈ విధంగా ఎమ్మెల్యే పేరు ప్రతిష్టలు,ఖ్యాతి దెబ్బతీసే విధంగా వ్యవహరిస్తున్న భూక్యా నందుపై క్రిమినల్ కేసు నమోదు చేసి కఠినంగా శిక్షించాలని నగదర్ రెడ్డి కోరారు.

తెలంగాణ అభివృద్ధికి కేంద్రం మద్ధత్తుగా నిలువాలి









ఇండియన్ రోడ్స్ కాంగ్రెస్ సదస్సులో సీఎం రేవంత్ రెడ్డి

హైదరబాద్, బతుకమ్మ: తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం మద్దతుగా నిలవాలని ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి కోరారు. నిర్దేశించిన లక్ష్యాల సాధనలో దేశం ప్రగతి సాధించడానికి తెలంగాణ కూడా తోడ్పాటును అందిస్తుందని స్పష్టం చేశారు.హైదరాబాద్ హైటెక్స్‌లో 85వ ఇండియన్ రోడ్స్ కాంగ్రెస్ వార్షిక సదస్సును ముఖ్యమంత్రి ,కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ తో కలిసి ప్రారంభించారు. ఈ సదస్సులో మంత్రులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, పొన్నం ప్రభాకర్ , ఎంపీలు ఈటల రాజేందర్ , డీకే అరుణ, రఘునందన్ రావు తో పాటు పలువురు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ, దేశ భద్రత, జాతీయ ప్రాధాన్యతలు, మౌలిక సదుపాయాల కల్పన, ప్రజా సంక్షేమం వంటి విషయాల్లో రాజకీయాలకు తావు లేకుండా ఐక్యంగా పనిచేయాలని అన్నారు. రాజకీయాలను ఎన్నికల వరకే పరిమితం చేసి మిగిలిన సమయం దేశాభివృద్ధిపై దృష్టి సారించాల్సిన ఆవశ్యకతను నొక్కిచెప్పారు.తెలంగాణలో చేపట్టాల్సిన రోడ్ నెట్‌వర్క్‌కు సంబంధించిన ప్రతిపాదనలను ఇప్పటికే అనేక సందర్భాల్లో అందించామని గుర్తుచేస్తూ వాటిపై తగిన చర్యలు తీసుకోవాలని నితిన్ గడ్కరీ కి విజ్ఞప్తి చేశారు. “వికసిత్ భారత్ 2047 లక్ష్యాలకు అనుగుణంగా తెలంగాణ రాష్ట్రం స్పష్టమైన విధానాలతో ముందుకు వెళుతోంది. స్వాతంత్ర్యం వచ్చి వందేళ్లు పూర్తయ్యే 2047 నాటికి తెలంగాణ తనవంతుగా 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దాలని సంకల్పంతో ముందుకు వెళుతున్నాం. కేంద్రం కూడా తనవంతుగా రాష్ట్రానికి సహకారం అందించాలి అన్నారు. అందుకోసం తెలంగాణను మూడు జోన్లుగా విభజన చేసి లక్ష్యాలను నిర్దేశించాం. ఔటర్ రింగ్ రోడ్డు లోపలి భాగాన్ని సర్వీస్ సెక్టార్‌గా, ఓఆర్ఆర్ నుంచి రీజినల్ రింగ్ రోడ్డు మధ్య భాగం తయారీ రంగాన్ని ప్రోత్సహిస్తున్నాం. రీజినల్ రింగ్ రోడ్డు నుంచి రాష్ట్ర సరిహద్దు ప్రాంతం వరకు వ్యవసాయం, వ్యవసాయ ఆధారిత పరిశ్రమలకు ప్రాధాన్యమిస్తున్నాం.ఆయా రంగాలు అభివృద్ధి సాధించడానికి రవాణా సౌకర్యాలు కల్పించాల్సిన అవసరం ఉంది. అందుకు పటిష్టమైన రోడ్ నెట్‌వర్క్ ఉండాలి. ప్రధానంగా నగరాలు, గ్రామాలతో పాటు పారిశ్రామిక కారిడార్లను అనుసంధానం చేస్తూ రోడ్ నెట్‌వర్క్‌ను అభివృద్ధి చేయడం ద్వారా కనెక్టివిటీ, మొబిలిటీ పెరుగుతాయి. తద్వారా వ్యాపార, వాణిజ్య రంగాలు వృద్ధి సాధిస్తాయి.మౌలిక సదుపాయాల కల్పనలో రోడ్లు మాత్రమే కాకుండా హెల్త్‌కేర్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ విషయంలో కూడా తెలంగాణ ఎన్నో కీలకమైన చర్యలు చేపట్టింది. హెల్త్ కేర్ ప్రాధాన్యత దృష్ట్యా పురాతన ఉస్మానియా జనరల్ ఆస్పత్రిని అత్యంత అధునాతన వసతులతో నిర్మిస్తున్నాం. అలాగే రాష్ట్రంలోని టిమ్స్ ఆస్పత్రులు, వరంగల్‌లోని సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రితో పాటు మొత్తంగా 8 వేల పడకల సామర్థ్యంతో ఆస్పత్రులను నిర్మిస్తున్నాం” అని ముఖ్యమంత్రి వివరించారు. 85వ ఇండియన్ రోడ్స్ కాంగ్రెస్‌కు హైదరాబాద్ వేదిక కావడం గర్వకారణంగా ఉందని చెప్పారు. డిసెంబర్ 7, 8, 9 తేదీల్లో భారత్ ఫ్యూచర్ సిటీలో నిర్వహించే ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సమ్మిట్‌లో భాగస్వాములు కావాలని సదస్సుకు హాజరైన ప్రతినిధులను ఈ సందర్భంగా ముఖ్యమంత్రి ఆహ్వానం పలికారు. ఈ సదస్సులో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు, ఐఆర్‌సీ అధ్యక్షుడు లక్ష్మి కాంత పది, ఇతర కార్యవర్గ సభ్యులు, కేంద్ర, రాష్ట్ర ఉన్నతాధికారులు, ఆయా సంస్థలకు చెందిన నిపుణులు హాజరయ్యారు.

1104 యూనియన్ ఎన్నికల ప్రక్రియ పూర్తి

నిజామాబాద్ డివిజన్ అధ్యక్ష కార్యదర్శులుగా రఘువీర్, అశోక్



ఇందూర్, బతుకమ్మ:విద్యుత్ శాఖ కు సంబందించిన 1104 యూనియన్ నిజామాబాద్ డివిజన్ ఎన్నికలు హోరా హోరిగా సాగాయి. పోటీదారులు పోటీ చేసేందుకు ఆసక్తి చూపించడంతో నాయకులు రఘునందన్, రాజేందర్ గౌడ్ ఎన్నికలు జరిపించారు. ఏకగ్రీవం చేద్దామని పోటీదారులను బుజ్జగించిన, ససేమిరా అనడంతో ఎన్నికలు అనివార్యమ య్యాయి, పోటీలో నిలబడే వారి నుంచి నామినేషన్లు స్వీకరించారు. డివిజన్ అధ్యక్ష పదవికి రఘువీర్ సాయినాథ్ రెడ్డి పోటీలో నిలిచారు. మొత్తం 184 ఓట్లు పోలవగా 133 ఓట్ల తో రఘువీర్ అధ్యక్షునిగా గెలుపొందాడు. కార్యదర్శి గా అశోక్, ఖాశిం బాబు పోటీలో ఉండగా 100 ఓట్లతో అశోక్ విజయం సాధించాడు. వర్కింగ్ ప్రెసిడెంట్ గా ముగ్గురు బరిలో నిలవగా, ప్రవీణ్ 77 ఓట్లు సాధించి గెలుపొందాడు. ఇందులో ఇద్దరు ఏఎల్ఎంలు కమలాకర్, సుంకరి నాగన్న కాగా, లైన్ మెన్ ప్రవీణ్ ఉన్నాడు. అసోసియేట్ ప్రెసిడెంట్ గా ఇద్దరు పోటీ చేయగా, ప్రశాంత్ కు 74 ఓట్లు రాగా, పఠాన్ 110 ఓట్లు సాధించి విజయం సాధించాడు. పోటాపోటి జరిగిన ఎన్నికలలో గెలుపొందిన వారిని రఘునందన్, రాజేందర్ గౌడ్, లింగం, నరేందర్ నాయక్ అభినందించారు.



ఎస్‌జీఎఫ్ మండల స్థాయి క్రీడోత్సవాలను ప్రారంభించిన ఎమ్మెల్యే







ధర్పల్లి, బతుకమ్మ:ధర్పల్లి మండలం హొన్నాజిపేట జెడ్పీ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన 70వ ఎస్‌జీఎఫ్ మండల స్థాయి క్రీడోత్సవాలను ఎమ్మెల్యే డా. ఆర్. భూపతి రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ఘనంగా ప్రారంభిం చారు. ఈ సంద ర్భంగా క్రీడా జ్యోతిని వెలిగించి, క్రీడా పతాకాన్ని ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే డా. ఆర్. భూపతి రెడ్డి మాట్లాడుతూ.. క్రీడలను ప్రతి ఒక్కరూ తమ దినచర్యలో భాగంగా చేసుకో వాలని సూచించారు. క్రీడల వల్ల శారీరక దారు ఢ్యంతో పాటు మానసిక ప్రశాంతత లభిస్తుందని, విద్యార్థుల్లో క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం, స్నేహ భావం, జట్టుగా పనిచేసే తత్వం పెంపొం దుతాయని తెలిపారు. విద్యపై రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న ఖర్చు వ్యయం కాదని, భవిష్యత్తు తరాల అభివృద్ధికి పెట్టే పెట్టుబడి అని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో అన్ని రకాల మౌలిక వసతులు కల్పిస్తుండటంతో విద్యార్థుల ప్రవేశాలు పెరుగుతున్నాయని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయుల కొరతను అధిగమించేందుకు 13 వేలకుపైగా ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేసినట్లు వెల్లడించారు.గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో విద్యారంగానికి బడ్జెట్‌లో సుమారు 4 శాతం మాత్రమే కేటాయించగా, కాంగ్రెస్ ప్రభుత్వం విద్యారంగానికి 8 శాతం నిధులు కేటాయించి చిందని తెలిపారు. రానున్న రోజుల్లో విద్యారం గానికి మరిన్ని నిధులు కేటాయించే దిశగా ప్రభుత్వం కృషిచేస్తోం దన్నారు.అదేవిధంగా ఐటీఐలను అడ్వాన్స్‌డ్ ట్రైనింగ్ సెంటర్లుగా మార్చి విద్యార్థులకు నైపుణ్య శిక్షణతో పాటు మెరుగైన ఉపాధి అవకాశాలు కల్పించే దిశగా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని వివరించారు.

విద్యార్థులకు సూపర్ బ్రెయిన్ యోగ ఒక వరం

అంతర్జాతీయ గుంజిళ్ళ ప్రచారకులు అందె జీవన్ రావు





నందిపేట్, బతుకమ్మ :విద్యార్థులు సూపర్ బ్రెయిన్ యోగా ప్రతినిత్యం చేయడం వలన జ్ఞాపక శక్తి, అభ్యసనం, సృజనాత్మకత, జ్ఞానం, ఏకాగ్రత, గుర్తుంచుకోవడం, సమస్యా పరిష్కారం, వ్యాధి నిరోధక శక్తి మొదలైనవి పెంపొంది, సమస్యలు, ఆందోళనల నుండి ఉపశమనం కలుగుతుందని, ఇంత గొప్ప సూపర్ బ్రెయిన్ యోగ ముఖ్యంగా విద్యార్థులకు ఓ వరం లాంటిదని గుంజిళ్ళు (సూపర్ బ్రెయిన్ యోగ) అంతర్జాతీయ ప్రచారకులు అందె జీవన్ రావు అన్నారు.నందిపేట్ మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయ పాఠశాల, జూనియర్ కళాశాలల్లో ఇంటర్నేషనల్ లయన్స్ క్లబ్ ఆఫ్ నిజామాబాద్-నందిపేట్ ఆధ్వర్యంలో “ సూపర్ బ్రెయిన్ యోగా” అంశంపై ఆయన గురువారం వర్కుషాప్ నిర్వహించారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సూపర్ బ్రెయిన్ యోగా వలన మెదడు చురుకుదనం పెరిగి జ్ఞాపక శక్తి మెరుగుపడుతుందని పరిశోధనల ద్వారా తేలిందన్నారు.ఆ పరిశోధనకు సంబందించిన వివరాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా విద్యార్థులకు వివరించారు . ఉదయం సూపర్ బ్రెయిన్ యోగా చేయడం వలన రోజంతా పదునైన మనసుతో రోజువారీ కార్యక్రమములలో చురుకుగా పాల్గొనవచ్చు నన్నారు . అనంతరం విద్యార్థినులు, సిబ్బందిచే 14 రౌండ్లు సూపర్ బ్రెయిన్ యోగాను చేయించారు . కళాశాల ప్రత్యేక అధికారిణి మాట్లాడుతూ విద్యార్థినులు సూపర్ బ్రెయిన్ యోగా ను ప్రతి రోజు ఆచరిస్తూ మేధో సంపత్తిని, ఆరోగ్యాన్ని పెంపొందించుకోవాలని సూచించినారు. విద్యార్థుల సందేహాలకు అందె జీవన్ రావు సమాధానాలతో నివృత్తి చేసినారు. తాను వివిద సదస్సులలో సూపర్ బ్రెయిన్ యోగా అంశంపై సమర్పించిన పరిశోధనా ప్రతులను ప్రత్యేక అధికారిణికి అందజేసినారు. ఇంటర్నేషనల్ లయన్స్ క్లబ్ అఫ్ నిజామాబాదు రీజినల్ చైర్మన్ పులగం హన్మాండ్లు, జోన్ చైర్మన్ అబ్బయ్య లింబాద్రి నందిపేట్ క్లబ్ అధ్యక్షులు మహిపాల్, కార్యదర్శి గంగాధర్, కోశాధికారి నరేష్, సభ్యులు శాలువాతో ఘనంగా సన్మానించారు . ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు క్లబ్ సభ్యులు సురేష్, భూమన్న, నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

మహిళా మంత్రిపై ఎమ్మెల్యే అనుచిత వ్యాఖ్యలు అమానుషం..!

కాంగ్రెస్ శ్రేణుల ధర్నా

భీమ్ గల్, బతుకమ్మ :జిల్లా ఇంచార్జ్ మంత్రి సీతక్కపై మాజీ మంత్రి, ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి అనుచిత వ్యాఖ్యలు చేయడాన్ని నిరసిస్తూ మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గురువారం సాయంత్రం పట్టణ కేంద్రంలో ధర్నా కార్యక్రమంను నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణ కేంద్రంలోని సుమంగళి చౌరస్తా వద్ద ధర్నా నిర్వహించి ఎమ్మెల్యే ప్రశాంత్ రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా మండల పార్టీ ప్రెసిడెంట్ మల్లెల లక్ష్మణ్, మండల సర్పంచ్ ల ఫోరమ్ ప్రెసిడెంట్ అరిగేల జనార్దన్ లు మాట్లాడుతూ ఓ మహిళా మంత్రిని పట్టుకొని ఇష్టారీతినా మాట్లాడం అవివేకమని అన్నారు. మంత్రి సీతక్క గురించి మాట్లాడే నైతిక హక్కు



ఎమ్మెల్యేకు లేదని వారు అన్నారు. ఈ సందర్భంగా ప్రశాంత్ రెడ్డికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ ప్రెసిడెంట్ పర్స అనంత్ రావు, అధికార ప్రతినిధి వాకా మహేష్,



కౌన్సిలర్లు, తోట సతీష్, అంజూమ్, వంశీకృష్ణ, నరేష్, బడా భీమ్ గల్ స్వామి, బింగువార్ రాము, సందు పవన్, సేవాలాల్, చెంగల్ సర్పంచ్ రాజు తదితరులు పాల్గొన్నారు.

బాడీ ఫ్రీజర్ వితరణ చేసిన అనుపాల కుటుంబం

స్మశానవాటికలో బెంచీల ఏర్పాటుకు హామీ



భీమ్ గల్, బతుకమ్మ :గోనుగొప్పుల గ్రామంలో మృతదేహాలను భద్రపరిచేందుకు ఫ్రీజర్ సౌకర్యం లేకపోవడాన్ని గుర్తించిన గ్రామానికి చెందిన అనుపాల కుటుంబ సభ్యులు బాడీ ఫ్రిజర్ విరాళంగా అందించారు. ఇటీవలె బాడీ ఫ్రిజర్ ధాత కుటుంబ సభ్యుడు అనుపాల గంగారం (టీచర్) మృతి చెందిన సందర్భంగా వారికి ఫ్రిజర్ విషయంలో ఎదురైన ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని అనుపాల ముత్తెన్న కుటుంబ సభ్యులతో గ్రామ కమిటీ పెద్దలు ఫ్రిజర్ గురించి చర్చించారు.దీనికి సానుకూలంగా స్పందించిన కుటుంబ సభ్యులు రూ.60 వేల విలువైన ఫ్రీజర్‌ను గ్రామానికి అందించేందుకు అంగీకరించి, అందజేశారు . అంతేకాకుండా స్మశానవాటికలో అంత్యక్రియలకు వచ్చే ప్రజలు కూర్చునేందుకు వీలుగా ఆరు బెంచీలు ఏర్పాటు చేయిస్తామని హామీ ఇచ్చారు. గ్రామ ప్రజల అవసరాన్ని గుర్తించి ముందుకు వచ్చిన అనుపాల కుటుంబ సభ్యులకు గ్రామ ప్రజల తరపున గ్రామ పెద్దలు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

శ్రీలక్ష్మీనృసింహుల కళ్యాణం

కమనీయం .....రమణీయం
లోక కల్యాణార్థం వైభవంగా శ్రీవారి దివ్య కల్యాణం.

భీమ్‌గల్ , బతుకమ్మ :లోక కల్యాణార్థం, భక్తజనుల శ్రేయస్సు, సకల లోకాల సౌభాగ్యాన్ని కాంక్షిస్తూ ప్రముఖ దివ్యక్షేత్రమైన నింబాచల క్షేత్రంపై కొలువుదీరిన కలియుగ దైవం శ్రీ లక్ష్మీనరసింహ స్వామి దివ్య కల్యాణ మహోత్సవం కన్నుల పండువగా, అంగరంగ వైభవంగా జరిగింది. స్వామివారి బ్రహ్మోత్సవాల్లో అత్యంత విశిష్టమైన కల్యాణ ఘట్టాన్ని తిలకించేందుకు వేలాదిగా భక్తులు తరలివచ్చారు. గోవింద నామస్మరణలు, మంగళ వాయిద్యాలు, వేద మంత్రోచ్చారణలతో నింబాచల క్షేత్రం ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది. స్వామివారి దివ్య మంగళ స్వరూపాన్ని దర్శించుకున్న భక్తులు భక్తిపారవశ్యంలో మునిగిపోయారు. కల్యాణ మహోత్సవంలో భాగంగా తొలుత ఉదయం 9.30 గంటలకు గర్భాలయంలో ప్రధాన అర్చకుల ఆధ్వర్యంలో శ్రీ లక్ష్మీనరసింహ స్వామి మూలవిరాట్టుకు శాస్త్రోక్తంగా కల్యాణ క్రతువు నిర్వహించారు. అనంతరం స్వర్ణాభరణాలతో సర్వాంగ సుందరంగా అలంకరించిన స్వామివారి ఉత్సవ విగ్రహాలను పుష్పాలతో అలంకరించిన పల్లకీలో మంగళ వాయిద్యాల నడుమ కల్యాణ మండపానికి తీసుకువచ్చారు. భక్తుల జయజయధ్వానాలు, గోవింద నామస్మరణల మధ్య స్వామివారు కల్యాణ మంటపంలో వేదికపై కొలువుదీరారు. కల్యాణ వేడుకలో భాగంగా ముందుగా కలశ పూజ, విశ్వక్సేన పూజ, రక్షాబంధనం తదితర వైదిక క్రతువులను అర్చకులు సంప్రదాయబద్ధంగా నిర్వహించారు. యజ్ఞోపవీత ధారణ, పాద ప్రక్షాళన, మధుపర్క సమర్పణ, గోత్ర ప్రవర పఠనం వంటి పూజా కార్యక్రమాలు వేద మంత్రాల మధ్య జరిగాయి. ప్రతి ఘట్టాన్ని శాస్త్రోక్తంగా నిర్వహిస్తూ కల్యాణ మహోత్సవంలోని ఆధ్యాత్మిక అంతరార్థాన్ని అర్చకులు వివరించారు. కల్యాణ క్రతువులో అత్యంత పవిత్రమైన కన్యాదాన ఘట్టం భక్తులను భక్తిభావంలో ముంచెత్తింది. శ్రీ మహాలక్ష్మి అమ్మవారిని శ్రీ నృసింహ స్వామివారికి కన్యాదానం చేసే పవిత్ర కార్యక్రమాన్ని అర్చకులు వేద మంత్రాల సాక్షిగా నిర్వహించారు. అనంతరం స్వస్తిక్ చిహ్నాలతో అలంకరించిన కల్యాణ పీఠంపై స్వామిని , అమ్మవారిని ఎదురెదురుగా ఆశీనులను చేసి మంగళాష్టకాలు పఠించారు. జీలకర్ర బెల్లం, ముత్యాల తలంబ్రాలు, పట్టు వస్త్రాలు, పూల బాషింగాలు సమర్పిస్తూ కల్యాణ ఘట్టాలను వైభవంగా









నిర్వహించారు.అమ్మవారికి కాట్టే తాళిని భక్తులకు చూపించి మాంగల్యం తంతునానేన' అనే పవిత్ర మంత్రోచ్చారణల మధ్య శ్రీ లక్ష్మీనరసింహ స్వామివారిచే అమ్మవారి మెడలో మాంగల్యధారణ గావించారు. ఈ అపురూప ఘట్టం భక్తులను పరవశింపజేసింది. అనంతరం అక్షతారోపణం, బ్రహ్మముడి, ఆశీర్వచన కార్యక్రమాలను నిర్వహించారు. కల్యాణ మహోత్సవాన్ని దర్శించుకున్న భక్తులకు అర్చకులు ప్రసాద అక్షింతలు అందించి ఆశీర్వదించారు. రాత్రి వివాహ స్థాలీపాక హోమాన్ని సంప్రదాయబద్ధంగా నిర్వహించారు.స్వామివారి కల్యాణ మహోత్సవాన్ని పురస్కరించుకుని భీమ్ గల్ సర్వసమాజ్ ఆధ్వర్యంలో వరుడు నర్సింహునికి,



వధువు శ్రీలక్ష్మి అమ్మవారికి భక్తిశ్రద్ధలతో పట్టు వస్త్రాలు, పుస్తె మట్టెలను సమర్పించారు. సర్వసమాజ్ అధ్యక్షుడు పతాని కృష్ణ నాయకత్వంలో కమిటీ సభ్యులు, వివిధ వర్గాల ప్రతినిధులు కలిసి ఊరేగింపుగా బయలుదేరి నింబాచల క్షేత్రానికి చేరుకున్నారు. మంగళ వాయిద్యాలు, భక్తుల నామస్మరణల మధ్య స్వామివారి సన్నిధికి చేరుకుని కల్యాణ మహోత్సవం సందర్భంగా పట్టు వస్త్రాలు, పుస్తె మట్టెలను సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.